# కలంయోధుడు

# శ్రీ కోటంరాజు రామారావు

**(1897-1961)**

రచన

**డా॥ సి. భవానీదేవి**

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | జననం–బాల్యం | 21 |
| 2. | విద్యాభ్యాసం | 23 |
| 3. | కుటుంబం | 23 |
| 4. | పాత్రికేయరంగ ప్రవేశానికి ముందు | 26 |
| 5. | పాత్రికేయులుగా జననం | 27 |
| 6. | ది న్యూటైమ్స్ | 27 |
| 7. | ది లీడర్ | 28 |
| 8. | ది అడ్వకేట్ ఆఫ్ ఇండియా | 29 |
| 9. | ది సింధ్ అబ్జర్వర్ | 31 |
| 10. | ది టైమ్స్ ఆఫ్ ఇండియా | 33 |
| 11. | చీరాలలో కొంత కాలం | 35 |
| 12. | ది పయొనీర్ | 36 |
| 13. | ది ఇండియన్ డెయిలీ మెయిల్ | 39 |
| 14. | బాంబే క్రానికల్ | 41 |
| 15. | ది ఫ్రీ ప్రెస్ జర్నల్ | 43 |
| 16. | స్వరాజ్య | 44 |
| 17. | ది నేషనల్ కాల్ | 45 |
| 18. | ది పీపుల్ | 45 |
| 19. | ది డాన్ | 45 |
| 20. | ది హిందూస్తాన్ టైమ్స్ | 46 |

| | | |
|---|---|---|
| 21. | నేషనల్ హెరాల్డ్ | 47 |
| 22. | జైలు జీవితం | 54 |
| 23. | నేషనల్ హెరాల్డ్ మళ్ళీ పుట్టింది | 58 |
| 24. | ఫ్రీలాన్స్ జర్నలిస్టు | 61 |
| 25. | త్రివర్ణ రాగ రంజితం | 61 |
| 26. | ది సెర్చిలైట్ | 62 |
| 27. | ఇండియన్ న్యూస్ క్రానికల్–కాంగ్రెస్ సందేశ్ | 65 |
| 28. | ది పీపుల్ | 65 |
| 29. | అక్టోబరు 1950 విప్లవం | 65 |
| 30. | అమెరికా పర్యటన | 66 |
| 31. | రాజ్యసభ సభ్యుడు | 67 |
| 32. | కష్టకాలం | 69 |
| 33. | కాడెద్దుల విజయం | 71 |
| 34. | జర్నలిస్టుల ఐక్యతకోసం | 72 |
| 35. | పంచవర్ష ప్రణాళిక ప్రచారక సలహాదారు | 73 |
| 36. | కలమే నా ఆయుధం | 74 |
| 37. | విషాద మరణం | 76 |
| 38. | ముగింపు | 76 |
| 39. | పనిచేసిన పత్రికలు | 79 |
| 40. | యుద్ధము – జాతీయత (వ్యాసం) | 81 |
| 41. | సంగ్రామానంతర ప్రపంచము–జాతీయత (వ్యాసం) | 101 |
| 42. | ఉపయుక్త గ్రంథ సూచి | 117 |

# 'కలంయోధుడు' శ్రీ కోటంరాజు రామారావు

నలభై సంవత్సరాలకు పైగా పత్రికా సంపాదకత్వంలో వివిధ దశలలో పనిచేసి బహుముఖ ప్రజ్ఞతో ప్రముఖ ఆంగ్ల దినపత్రిక "నేషనల్ హెరాల్డ్" ప్రథమ సంపాదకునిగా అమూల్యమైన సేవలందించిన ప్రముఖ పాత్రికేయుడు, నాటి బ్రిటీషు ప్రభుత్వ విధానాలను విమర్శించి కలాన్ని కత్తిగా ఝుళిపించి తన సంపాదకీయాలద్వారా స్వాతంత్ర్య సముపార్జనకు ప్రజలను ఉత్తేజపరచిన అకళంక దేశభక్తుడు, స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ కోటంరాజు రామారావు. విదేశీ పాలకుల విధానాలు, సిద్ధాంతాలపై నిప్పులు చెరిగే సంపాదకీయాలను వెలువరించి ప్రజల, స్వాతంత్ర్య సమరయోధుల ప్రశంసలనందిన ప్రఖ్యాత సంపాదకులుగా బ్రిటీషు ప్రభుత్వాధికారుల క్రోధాగ్నికి ఆహుతై అక్షరశక్తితో ఎదుర్కొన్న నేరానికి ఆరుమాసాలదాకా లక్నో జైలులో నిర్బంధింపబడిన త్యాగశీలి. మొదటి రాజ్యసభ సభ్యుడు, స్వాతంత్ర్య సముపార్జనానంతరం ఏర్పరిచిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంస్థాపనా సభ్యులు, ప్రెస్ కమీషన్ ప్రాదుర్భావానికి ప్రధాన సూత్రధారి, భారత ప్రభుత్వ పంచవర్ష ప్రణాళిక ప్రచారక సలహాదారులుగా వివిధ రూపాలలో దేశానికి సేవ లందించిన మహనీయమూర్తి. ఇరవైఅయిదుకు పైగా భారతీయ పత్రికలకు పనిచేసిన నిజమైన 'కలంయోధుడు' రామారావుగారి సేవలనూ, జీవిత విశేషాలనూ తెలుసుకోవటం ఈనాటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం.

## జననం - బాల్యం

పాత్రికేయ ప్రపంచం గర్వించదగిన ఈ మహోన్నత వ్యక్తి కోస్తా ప్రాంతంలో ప్రస్తుతం ప్రకాశం జిల్లా, నాటి అవిభాజ్య మద్రాసు రాష్ట్రంలోని